క్లుప్తంగా

గోదావరిలో ట్రాక్టర్ బోల్తా.. వ్యక్తి మృతి

తాళ్లపూడి: బల్లిపాడు ఇసుక ర్యాంపు వద్ద వాటర్ ట్యాంకర్ ట్రాక్టర్ అదుపు తప్పి, గోదావరిలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. తాళ్లపూడి ఎస్సై కె.వెంకట రమణ కథనం ప్రకారం.. గజ్జరం గ్రామానికి చెందిన కమిడి దుర్గారావు (50) వాటర్ ట్యాంకర్ ట్రాక్టర్‌తో ర్యాంపులోకి వెళ్తున్నాడు. ఆ క్రమంలో ఆ ట్రాక్టర్ అదుపు తప్పి గోదావరిలోకి దూసుకు వెళ్లింది. ట్రాక్టర్ సహా దుర్గారావు గోదావరిలో మునిగిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా సంఘటన జరిగిన ప్రదేశం ఏ మండల పరిధిలోకి వస్తుందనే అంశంపై చిడిపి, వేగేశ్వరపురం, బల్లిపాడు వీఆర్‌ఓలు, కొవ్వూరు, తాళ్లపూడి మండలాల పోలీసులు మల్లగుల్లాలు పడ్డారు. చివరకు తాళ్లపూడి మండలమని నిర్ధారించారు.

టీడీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలి

గోపాలపురం: భీమోలు పట్టాదారుల భూముల వ్యవహారంలో టీడీపీ నాయకుల అక్రమాలకు పాల్పడ్డారని వారిపై ప్రభుత్వం సీడీ సీఐడీ విచారణ చేపట్టాలని వైఎస్సార్ సీపీ దళిత విభాగం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం మండలంలోని భీమోలు జెడ్పీటీసీ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దళిత నాయకులు మాట్లాడారు. సుమారు 140 కుటుంబాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు చెందిన వారు 50ఏళ్లుగా సాగు చేసుకుంటున్న సుమారు 346 ఎకరాల భూమిని టీడీపీ నాయకులు మాజీ మంత్రి నారా లోకేష్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, పలువురు నాయకులు కౌలు దారులను సృష్టించి పేదల భూములను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై ప్రభుత్వం విచారణ చేపట్టి పేదలకు న్యాయం చేయాలని కోరారు. కాకర్ల గంగరాజు, ఈర్లగడ్డ నరేంద్రబాబు, కాకులపాటి వెంకట్రావు, ఉక్కుసూచి సురేష్ పాల్గొన్నారు.

అనుబంధాలపై గునపం పోటు

పెద్దాపురం: అన్నదమ్ముల అనుబంధాన్ని ఆస్తిత గాదా చిదిమేసింది. తోడబుట్టిన తమ్ముడినే అన్న హతమార్చేలా చేసింది. పెద్దాపురం మండలం గుడివాడలో ఈ ఘోరం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన నల్లం శెట్టి త్రిమూర్తులు, ఉదయ్ భాస్కర్ (55) అన్నదమ్ములు. వారసత్వంగా వచ్చిన ఎకరం పొలం కోసం వీరిద్దరి మధ్య మూడు నెలలుగా తగాదా జరుగుతోంది. వీరి మధ్య మంగళవారం ఉదయం కూడా తీవ్ర స్థాయిలో వాగ్వాదం జరిగింది. ఇద్దరి మధ్య ఆవేశకావేశాలు పెరిగాయి. ఈ క్రమంలో అన్న త్రిమూర్తులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. విచక్షణ కోల్పోయి తమ్ముడు ఉదయ్ భాస్కర్‌పై ఒక్కసారిగా దాడి చేసి, గునపంతో పొడిచాడు. ఈ దాడిలో ఉదయ భాస్కర్ అక్కడికక్కడే మృతి చెందాడు. అతడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. సమాచారం అందుకున్న పెద్దాపురం సీఐ రవికుమార్, ఎస్సై వి.సురేష్ సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నారు.

జగన్‌తోనే సుపరిపాలన

- మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ
- గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



కవులూరులోఅభివృద్ధి పనుల పట్టికను ఆవిష్కరిస్తున్న మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్, నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ ఆదినారాయణ

నిడదవోలు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజలకు మంచి జరుగుతుందని మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. పట్టణంలో రామ్‌నగర్ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఛైర్మన్ ఆదినారాయణ ప్రభుత్వం గత నాలుగున్నరేళ్లలో అందించిన సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, ఏసీఎస్ కన్వీనర్ షేక్ ఖాన్‌భాషా, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ముంగంటి కృపానందం, పార్టీ జిల్లా కార్యదర్శి మద్దిపాటి ఫణీంద్ర, కౌన్సిలర్లు ఎండీ షకీరాబేగం, అలమూరి భారతి, కొత్తపల్లి సుప్రియ, పువ్వల రతీదేవి, అహ్మదున్నీషాబేగం, గుర్రం శాంతిశ్రీ, ఆరుగొళ్ళు వెంకటేశ్వరరావు, ఆకుల ముకుందరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్ల: గడచిన నాలుగున్నరేళ్లలో సుపరిపాలన కొనసాగుతోందని, నిరుపేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్ అన్నారు. మండంలోని కవులూరు, నబీపేట గ్రామాలకు సంబంధించి కవులూరులో మంగళవారం వై ఏపీ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచ్ మద్దిపాటి శ్రీనివాసరావు, నబీపేట సర్పంచ్ గోతం సత్యలక్ష్మి, ఎంపీటీసీ గారపాటి ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రెండు గ్రామాలకు సంబంధించి సచివాలయం వద్ద అభివృద్ధి పనుల డిస్‌ప్లే బోర్డును వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్, సచివాలయాల కన్వీనర్ కఠారి రాజ్‌కుమార్, ముప్పిడి వెంకటరత్నం, గోతం కృష్ణాయాదవ్, పిచ్చుకల ప్రసాద్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మునిపల్లిలో...

నిడదవోలు రూరల్: మునిపల్లి గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ వెలగన పోలయ్య, సర్పంచ్ వెలగన నరేష్ పాల్గొని గ్రామ అభివృద్ధి డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. పార్టీ శ్రేణులతో కలిసి వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం గ్రామంలోని సీనియర్ ఓటర్లను కలిసి రాష్ట్రానికి సీఎం జగన్ చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఎంపీటీసీ సభ్యుడు కొర్లపాటి మోహన్, మాజీ ఎంపీపీ మన్యం సూర్యనారాయణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కాలాబత్తుల సుజాత, సొసైటీ అధ్యక్షుడు యాళ్ల రామారావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు కొమ్మన హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ధుమంతునిగూడెంలో..

దేవరపల్లి: ధుమంతునిగూడెం గ్రామ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు పాల్గొని అభివృద్ధి, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించగా, ఏఎంసీ ఛైర్మన్ గన్నమని జనార్దనరావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పల్లెల్లనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరంగం రామలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు సత్తి జగదీశ్వరరెడ్డి, కడలి చిట్టిబాబు, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ కుసులూరి వెంకటసతీష్, వైఎస్సార్ సీపీ మండల మహిళా అధ్యక్షురాలు కడలి హైమావతి, పార్టీ నాయకులు, గృహసారథులు, గ్రామ వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఊరించి.. ఉసూరుమనిపించి..

అన్నవరం: దఫదఫాలుగా కేంద్ర అధికారుల పర్యటనలు.. ప్రజాప్రతినిధులతో సమావేశాలు.. ఎన్నో వడపోతలు.. మరెన్నో మార్పులు.. ఇలా కేంద్ర పర్యాటక శాఖ ఎంతో హడావుడి చేసింది.. అన్నవరం దేవస్థానం అభివృద్ధికి నిధులు మంజూరు చేసేస్తామంది.. రూ.54 కోట్లతో డీపీఆర్ కూడా తయారైంది.. ఇంత హడావుడీ చేసి.. చివరకు ఓ రూ.10 కోట్లు మాత్రమే విదిలించాలని నిర్ణయించింది. ఇదిగో అదిగో అంటూ ఊరించి.. చివరకు ఉసూరుమనిపించేలా కేంద్రం తీసుకున్న నిర్ణయం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులను, అధికారులను అసంతృప్తికి గురి చేసింది.

హడావుడి చేసి.. ఆశలపై నీళ్లు జల్లి..

బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన తరువాత.. దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు పిలిగ్రిమేజ్ రిజువెనేషన్ అండ్ స్పిరిచ్యువల్ అగ్మంటేషన్ డ్రైవ్ (ప్రసాద్) స్కీము ప్రారంభించింది. తొలి దశలో ఉత్తరాది రాష్ట్రాల్లోని వారణాసి, మధుర తదితర ప్రముఖ పుణ్యక్షేత్రాలను అభివృద్ధి చేశారు. రెండో దశలో అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానాన్ని 2016లో ఎంపిక చేశారు. నిధుల మంజూరుకు ప్రతిపాదనలు కోరారు. దీనిపై అన్నవరం దేవస్థానం రూ.96 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి, పంపించింది. ప్రతిపాదనలపై నాలుగేళ్లుగా కేంద్ర, రాష్ట్ర పర్యాటక శాఖల ఉన్నతాధికారులు.. కాకినాడ ఎంపీ వంగా గీత, ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత శ్రీపూర్ణచంద్ర ప్రసాద్, అన్నవరం దేవస్థానం ఛైర్మన్ ఐవీ రోహిత్, ఈఓలతో దఫదఫాలుగా సమావేశాలు నిర్వహించారు. దేవస్థానానికి అత్యంత అవసరమైన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకుని కేంద్ర పర్యాటక అధికారులు రూ.54 కోట్లతో డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) తయారు చేశారు. దీనికి రాష్ట్ర పర్యాటక, అన్నవరం దేవస్థానం అధికారులు అంగీకరించారు. దీనిపై కేంద్ర పర్యాటక శాఖ అధికారులు తుది నివేదిక రూపొందించి, గత ఏడాది సెప్టెంబర్‌లో కేంద్ర పర్యాటక మంత్రి కిషన్‌రెడ్డి ఆమోదానికి పంపించారు. అక్కడ సంబంధిత ఫైల్ పెండింగ్‌లో ఉండటంతో ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే పర్వత ప్రసాద్, దేవస్థానం అధికారులు 2021లో కిషన్‌రెడ్డిని కలిసి, ప్రసాద్ స్కీము కింద రూపొందించిన డీపీఆర్ మేరకు నిధులు ఇవ్వాలని కోరారు. దీనిపై అప్పట్లో కేంద్ర మంత్రి సానుకూలంగానే స్పందించారు. అయినప్పటికీ చివరకు ఈ పథకం కింద రూ.10 కోట్లు మాత్రమే మంజూరు చేస్తామనడంతో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

నిధుల పెంపుపై కేంద్ర మంత్రిని కలవాలని యోచన

డీపీఆర్ ప్రకారం ప్రసాద్ స్కీము కింద రూ.54 కోట్లు మంజూరైతే ప్రతిపాదించిన పనులన్నీ చేయాలనుకున్నారు. తీరా ఇప్పుడు రూ.10 కోట్లు మాత్రమే మంజూరు చేస్తుండటంతో ఈ పనులన్నీ దేవస్థానమే సొంతంగా చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేయాలని కోరేందుకు తెలంగాణ ఎన్నికల అనంతరం కేంద్ర మంత్రి మరోసారి కలవాలని జిల్లా ప్రజాప్రతినిధులు యోచిస్తున్నట్లు సమాచారం. కేంద్రం రూ.10 కోట్లు మాత్రమే మంజూరు చేస్తే కేవలం అన్నదాన భవనం మాత్రమే నిర్మించాలని దేవస్థానం అధికారులు భావిస్తున్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నిడదవోలు: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ కేవీ పద్మావతి తెలిపారు. కౌన్సిల్ సభ్యులు, అధికారులు హాజరుకావాలన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా సేవలు అభినందనీయం

- హోం మంత్రి తానేటి వనిత
- లబ్ధిదారులకు రూ.101 కోట్ల రుణ మంజూరు పత్రాల పంపిణీ
- కిసాన్ ఫఖ్వాడా ద్వారా 10 వేల మంది రైతులకు చేరువ
- కొవ్వూరులో బ్యాంకు పక్షోత్సవాలు ప్రారంభం



రైతులకు రుణాల చెక్కు అందజేస్తున్న హోం మంత్రి తానేటి వనిత. చిత్రంలో బ్యాంకు సీజీఎం దినేష్ పంత్ తదితరులు

కొవ్వూరు: అగ్రి ఫెస్టివల్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో బరోడా కిసాన్ పఖ్వాడా ద్వారా 10 వేల మంది రైతులకు సేవలందించాలని లక్ష్యంగా పెట్టుకోవడం అభినందనీయమని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా కిసాన్ పఖ్వాడాను కొవ్వూరులోని ఓ ఫంక్షన్ హాలులో మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ, అగ్రి ఫెస్టివల్ పేరిట వ్యవసాయ కార్యక్రమాలతో పాటు వివిధ వ్యవసాయ ఉత్పత్తులు, పథకాలపై రెండు వారాల పాటు బ్యాంకు అవగాహన కల్పిస్తోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీసులకు రూ.1.35 కోట్లు ఇన్సూరెన్సు కవరేజీను బ్యాంకు ఆఫ్ బరోడా ప్రవేశపెట్టిందని చెప్పారు. అసాధారణమైన ఈ ప్యాకేజీని వినియోగించుకోవాలని పోలీసులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీసు జీతాల ప్యాకేజీకి ఈ నెల 23న రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఎంఓయూను మంత్రి ఆవిష్కరించారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం) దినేష్‌పంత్ మాట్లాడుతూ, మేళా ద్వారా లబ్ధిదారులకు రూ.101 కోట్ల రుణ మంజూరు పత్రాలను అందజేస్తున్నామని తెలిపారు. బ్యాంక్ హైదరాబాద్ జోన్‌లో 413 శాఖలున్నాయని, వీటిలో 207 సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయని చెప్పారు. వ్యవసాయ రంగానికి అందించిన రుణాలు సెప్టెంబర్ 30 నాటికి 21 శాతానికి పెరిగాయన్నారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలు అందజేశారు.

హైదరాబాద్ జోనల్ హెడ్ రితేష్ కుమార్ మాట్లాడుతూ, జోన్‌లో ఈ ఏడాది 50 పైగా బరోడా బ్యాంకు శాఖల ద్వారా రైతు సమావేశాలు, కిసాన్ మేళా వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. గత ఏడాది హైదరాబాద్ జోన్‌లో కిసాన్ పఖ్వాడా సందర్భంగా 300కు పైగా కిసాన్ మేళాలు, ఈవెంట్లు నిర్వహించామని, రూ.288 కోట్ల వ్యవసాయ రుణాలు అందించామని తెలిపారు. రైతులకు మరింత చేరువై ఘర్-ఘర్ కేసీసీ అభియాన్ పేరుతో కిసాన్ క్రెడిట్ కార్డుల డ్రైవ్ నిర్వహించనున్నామని చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్ పథకాలను ప్రోత్సహించడానికి కూడా ఈ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. అంతకు ముందు ఫంక్షన్ హాలు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను మంత్రి వనిత ప్రారంభించారు. రైతులకు ట్రాక్టర్లు అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జెడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, బ్యాంకు ఎన్‌డీజీఎం ఎంవీఎస్ సుధాకర్, డిప్యూటీ జీఎం చందన్ సాహో, ఏజీఎం కె.విజయరాజు, మాజీ ఎమ్మెల్యే జొన్నకూటి బాబాజీరావు, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, మాజీ ఏఎంసీ ఛైర్మన్ బండి పట్టాభి రామారావు, అక్షయ పాత్ర శ్రీనివాస రవీంద్ర, గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవసాయ బోరు

దేవరపల్లి: నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ బోరు వేసి ఇబ్బంది పెడుతున్నారని దేవరపల్లి మండలం సంగాయగూడెం గ్రామ రైతు సుంకవల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. తన పొలంలో 1992లో వ్యవసాయ బోరు వేసి పంటలను పండిస్తున్నట్టు ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బోరుకు 200 మీటర్ల దూరంలో ఇతరులు బోరు వేసుకోవాలని, కానీ కాడికట్టు రైతు తన బోరుకు 50 మీటర్ల దూరంలో వేసి ఇబ్బంది పెడుతున్నాడని ఆయన తెలిపారు. 150 మీటర్ల దూరంలో బోరు వేయడానికి భూగర్భవనరుల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారుల నుంచి అనుమతి తీసుకుని 50 మీటర్ల దూరంలో వేశారని, దీనివల్ల తన బోరునీటి మట్టం తగ్గుతుందని వివరించారు. దీనిపై గత నెల 30న స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు. అయినా బోరు ఏర్పాటును నిలుపుదల చేయలేదన్నారు. నిబంధనలను నిబంధనలు పాటించకుండా వేసిన బోరుకు విద్యుత్ సర్వీస్‌ను తొలగించాలని ఆయన అధికారులను కోరారు. దీనిపై మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ డి.వెంకటేష్‌ను వివరణ కోరగా 1992 సుంకవల్లి శ్రీనివాస్ బోరు వేసి మోటారు ఏర్పాటు చేసుకుని పంటలను పండించుకుంటున్నారని ఆయన తెలిపారు. కాడికట్టు రైతు తన పొలంలో 1993లో బోరు వేసినట్టు ఆయన తెలిపారు. అప్పటి నుంచి బోరుకు మోటారు ఏర్పాటు చేయలేదని చెప్పారు. ఇటీవల పొలంలో కొత్తగా బోరు వేసుకోవడానికి దరఖాస్తు చేసుకోగా, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి గ్రౌండ్ వాటర్ అధికారులకు పంపించగా, సుంకవల్లి శ్రీనివాసరావు బోరుకు 150 మీటర్ల దూరంలో బోరు వేసుకోవడానికి అనుమతి ఇచ్చినట్టు ఆయన తెలిపారు. అయితే కొత్తగా బోరు వేయకుండా 1993లో వేసిన బోరుకు విద్యుత్ సర్వీసు తీసుకుని, మోటారు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు.

క్లుప్తంగా

ఆడుదాం ఆంధ్రాపై సమీక్ష


గోపాలపురంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై సమీక్ష నిర్వహిస్తున్న ప్రత్యేక అధికారి సత్యగోవింద్

గోపాలపురం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పరిషత్ ప్రత్యేక అధికారి టి.సత్యగోవింద్ మండలంలోని ఎంఈఓ, పీఈటీ, పీడీలకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి పాఠశాల నుంచి విద్యార్థులను ఎంపిక చేసి వారికి తగిన తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. మండలాన్ని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించే దిశగా పనిచేయాన్నారు. ఎండీఓ జి.శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఆర్.శ్రీదేవి పీఈటీ, పీడీలు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం కోసం జగనే మళ్లీ రావాలి

గోపాలపురం: రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం మళ్లీ జగనే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. గోపాలపురం సచివాలయం 2 వద్ద మంగళవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. గ్రామంలో పల్లె నిద్ర చేశారు. ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, సర్పంచ్ పైడి శిరీష,మండలపార్టీ కన్వీనర్ పోతిరెడ్డి నాగరాజు, నాయకులు కూసం రామమోహన్‌రెడ్డి, కప్పల వరలక్ష్మి, పడమట సత్యనారాయణ, ముల్లంగి శ్రీనివాసరెడ్డి,గెల్లా వెంకటశ్రీను, ముద్దన మురళీపార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు

- హోమ్ మంత్రి తానేటి వనిత
- ఆరికిరేవులలో గడపగడపకూ మన ప్రభుత్వం

కొవ్వూరు: పార్టీలకు అతీతంగా అన్నీ వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిఅని రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. ఆరికిరేవుల గ్రామంలో మంగళవారం ఉదయం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మంత్రి వనిత ఇంటింటికీ వెళ్లి అప్యాయం గా పలకరిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గడచిన నాలుగున్నర ఏళ్ల కాలంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఆయా కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూర్చిన లబ్ధిని వివరించారు. సంక్షేమ సారధి ముఖ్యమంత్రి జగన మోహన్‌రెడ్డి ఆశీర్వదించాలని కోరారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యాలయం వద్ద మంత్రి వనిత ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మంత్రి వనితను నాయకులు ఘనంగా సత్కరించారు. స్థానిక సర్పంచ్ మట్టా శ్రీనివాస్, పీఏసీఎస్ అధ్యక్షుడు చావా నానిబాబు(పేర్రాజు), మాజీ సర్పంచ్ చావా చినపాపారావు, మాజీ ఏఎంసీ చైర్మన్ బండి పట్టాభి రామారావు, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోసిన శ్రీలేఖ, వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చౌటుపల్లి వీరన్న, ఉప సర్పంచ్ మల్లిపూడి వెంకట్రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఆరికిరేవులలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న హోమ్ మంత్రి తానేటి వనిత

మహిళాభ్యుదయానికి పూలే కృషి

కొవ్వూరు: దేశంలో మహిళాభ్యుదయానికి విశేష కృషి చేసిన సంఘ సంస్కకర్తలలో మహాత్మా జ్యోతిరావు పూలే ప్రముఖులని, సమ సమాజ స్థాపన కోసం నిరంతరం కృషి చేశారని రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. పట్టణంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం జ్యోతిరావుపూలే వర్ధంతిని నిర్వహించారు. మంత్రి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారతదేశంలో బాలిక విద్య కోసం తొలిసారి పాఠశాలను స్థాపించారన్నారు. బాల్య వివాహాలను వ్యతిరేకించడమే కాకుండా వితంతు వివాహాలను ప్రోత్సహించిన మహానీయుడని కొనియాడారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, శ్రీరామ సొసైటీ అధ్యక్షుడు అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, పట్టణ పార్టీ గౌరవ అధ్యక్షుడు నగళ్లపాటి శ్రీనివాస్, వేములూరు సర్పంచ్ ఆరేపల్లి శ్రీనివాస్, నాయకులు ఉప్పులూరి సూరిబాబు, కొటికలపూడి అబ్రహం , కౌన్సిలర్ మద్దిపట్ల సాయిగీత, వారా రాజీవ్, సూర్ల నరేష్ పాల్గొన్నారు.

అద్భుతం.. స్పటిక లింగ దర్శనం

పెరవలి: అన్నవరప్పాడు గ్రామంలో ఉన్న ఉమా విశ్వేశ్వర స్వామివారి ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్పటిక లింగం దర్శనం రెండో రోజు వందలాది మంది భక్తులు దర్శించుకున్నారు. మంగళవారం స్పటిక లింగ దర్శనం కోసం వచ్చిన క్యూకట్టారు. ఈ సందర్భంగా దాత బొలిశెట్టి రామకృష్ణ భక్తుల కోసం అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పంతం మంగతాయారు, సర్పంచులు, వైఎస్సార్ సీపీ నాయకులు అభివృద్ధి కమిటీ పంతం చిన్న, పంతం నాగేశ్వరరావు, ఓసూరి బాల నాగేశ్వరరావు, కోటిపల్లి గంగన్న, యాళ్ళబండి శ్రీనివాస్, యాంతం మల్లిఖార్జునరావు, గుత్తుల మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


అన్నవరప్పాడులో స్పటిక లింగం

10న రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మహాసభ

కొవ్వూరు: డిసెంబర్ పదో తేదీన విజయవాడలోని గాంధీనగర్‌లో జింఖానా గ్రౌండ్స్‌లో నిర్వహించే రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ప్రథమ మహాసభకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరూ హాజరు కావాలని కొవ్వూరు యూనియన్ అధ్యక్షుడు రాజాన అప్పారావు కోరారు. ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

వాహనాల వేలం రాబడి రూ.41,500

దేవరపల్లి: స్థానిక ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుకున్న ఆరు ద్విచక్ర వాహనాలను మంగళవారం స్టేషన్ ఆవరణలో ఎస్ఈబీ అసిస్టెంట్ సూపర్వైజర్ బీఎస్ఎస్‌వీ ప్రసాద్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించారు. వేలంలో ఐదు వాహనాలను పాటదారులు రూ.41, 500 పాడుకున్నట్టు సీఐ డి.సుధ తెలిపారు.

విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం

నిడదవోలు రూరల్: అట్లపాడులో విద్యుత్ సరఫరా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. 24 గంటలు విద్యుత్ అందించాలనే లక్ష్యంతో రూ.15 లక్షలతో నూతన ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను ప్రారంభించినట్టు జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు తెలిపారు. గ్రామంలో విద్యుత్ సమస్యలపై ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి నిధులు మంజూరుకు కృషి చేశారు. దీంతో స్థానిక నాయకులు మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు చేయాలి


సమావేశంలో పాల్గొన్న డీపీఓ సత్యనారాయణ

తాళ్లపూడి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు సక్రమంగా అందించాలని, అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ఆడుదాం ఆంధ్రా, అంగన్‌వాడీ కేంద్రాల్లో దాతల సహకారంతో నిర్వహించాల్సిన బంగారు కొండ, జగనన్న లేఅవుట్లలో గృహ నిర్మాణాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరిత గతిన గృహ నిర్మాణ పనులను పూర్తి చేయాలని, అదే విధంగా ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వెంకటరమణ, ఎంఈవోలు సీహెచ్ బాలామణి, సీహెచ్ నెహ్రూజీ, హౌసింగ్ అధికారులు, ఈవోపీఆర్డీ కేఎస్ వీరన్న, అంగన్‌వాడీ సూపరు వైజర్లు పాల్గొన్నారు.

నగదు తీస్తానని మోసానికి పాల్పడిన యువకుడి అరెస్టు

నిడదవోలు: ఏటీఎం కార్డుతో నగదు తీసి పెడతానని అమాయకులను మోసం చేసి సొమ్ము కాజేస్తున్న ఓ యువకుడిని పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. పట్టణ ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. నిడదవోలు పట్టణానికి చెందిన వెలగల జయచంద్రరెడ్డి ఈ నెల 21వ తేదీన స్థానిక యూనియన్ బ్యాంకు శాఖ చెందిన ఏటీఎంలో నగదు తీసుకోవడానికి వెళ్లాడు. అప్పటికే ఏటీఎం వద్ద మాటు వేసి ఉన్న రాజమండ్రి నగరం ఇన్నీసుపేటకు చెందిన కొప్పిశెట్టి రాజ్‌కుమార్ నగదు తీసిపెడతానని జయచంద్రారెడ్డి నుంచి ఏటీఎం కార్డు తీసుకున్నాడు. పిన్ నంబర్ కూడా చెప్పడంతో నగదు తీసి ఇచ్చి మరోక నకిలీ ఏటీఎం కార్డును జయచంద్రరెడ్డికి ఇచ్చాడు. అక్కడ నుంచి ఇంటికి వెళ్లిపోయారు. తర్వాత తన ఏటీఎం కార్డుతో నగదు అపహరించడంను గుర్తించిన ఆయన పట్టణ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసిన పట్టణ ఎస్సై పి.నాగరాజు దర్యాప్తు చేసి ఈ నెల 26న నిందితుడు రాజ్‌కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. పరిచయం లేని వ్యక్తులకు ఏటీఎం కార్డులు ఇచ్చి డబ్బులు డ్రా చేయవద్దని, ఎవరైనా అనుమానాస్పదంగా ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్సై నాగరాజు తెలిపారు.

జగనన్నతోనే పేదల సంక్షేమం

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- ఎస్సీ ఏరియాలో గడప గడపకూ మన ప్రభుత్వం

ఉండ్రాజవరం: జగనన్నతోనే పేదల సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలో మోర్త గ్రామంలో రెండో రోజు ఎస్సీ ఏరియాల్లో మంగళవారం రాత్రి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గ్రామ సర్పంచ్ చిటికెన సుజని ఆధ్వర్యంలో ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ నాలుగున్నరేళ్లుగా ఆయా కుటుంబాలకు అందించిన లబ్ధిని వివరించారు. అనంతరం సీక్లాస్ భూముల లీజు పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య, సొసైటీ అధ్యక్షుడు అలపాటి నరేంద్ర, వైస్ ప్రసిడెంట్ దాపర్తి రామసందీప్, గ్రామ వైసీపీ అధ్యక్షుడు చిటికెన సూరిబాబు, చిటికెన చిరంజీవి రాంబాబు, దమ్మెన్ను సర్పంచ్ గురజర్ల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు గెడ్డం రామకృష్ణ, పోలిశెట్టి బోస్, తాడిగడప వంశీ, తంగిరాల సుమ, పాతూరి వెంకట్రావు, శ్రీనివాసు, సిద్దార్థ రాజు, ఎం .చంద్రారావు, రమేష్, పాలాటి శరత్‌బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మోర్తలో మహిళకు సంక్షేమ లబ్ధి బుక్‌లెట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పూలేకు నివాళి

నిడదవోలు: మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పట్టణంలో బస్టాండ్ సెంటర్‌లో ఉన్న పూలే విగ్రహానికి మంగళవారం ఎమ్మెల్యే జి.శ్రీనివాస నాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, మున్సిపల్ వైస్ చైర్‌సర్సన్లు గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ముంగండి కృపానందం, కౌన్సిలర్లు పువ్వల రతీదేవి, చిలకల శారదాదేవి, గుర్రం శాంతిశ్రీ, ఆరుగొళ్ళు వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు వెలగన పాలయ్య, గంగుల గోపీయాదవ్, ఎండీ ఫయాజ్, ఎస్కే ఖాన్‌భాషా, బిర్రె రామకృష్ణ, గుర్రం జేమ్స్, వంగా నాగేశ్వరరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాయీబ్రాహ్మణల వనసమారాధన

నిడదవోలు: పట్టణంలో ఎంవీ నగర్‌లో ఉన్న తోటలో మంగళవారం నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తిక వనసమారాధన ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఉల్లాసంగా గడిపారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా హాహజరైన ఎమ్మెల్యే జి.శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పట్నాల గౌరీగణపతి, సంఘ అధ్యక్షుడు గంగిరెడ్డి శంకర్రావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.